సమాజంలో గురువుకు ప్రత్యేక స్థానం



హిందూపురం: కల్లూరు సుబ్బారావు ఓరియంటల్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వ విద్యార్థులు



హిందూపురం: బిట్ ఇంజినీరింగ్ కళాశాలలో మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ చంద్రమోహన్



పెనుకొండ మండలం గుట్టూరు జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు



పెనుకొండ: డిగ్రీ కళాశాలలో సర్వేపల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

సమాజంలో గురువుకు ప్రత్యేక స్థానం ఉందని వక్తలు తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా మండలాల్లో ఉన్న పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ ప్రపంచానికి పాఠాలు నేర్పే గురువును ప్రతి ఒక్కరూ గౌరవిస్తామన్నారు. చిన్నప్పటి నుండే విద్యా బుద్ధు నేర్పి, సమాజానికి మంచి పౌరులను అందించే గురుతర బాధ్యత టీచర్లదేనన్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

– సాక్షిబృందం



మడకశిర మండలం రేకులకుంట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు



మడకశిర: ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



పరిగి: టీచర్స్‌డే సందర్భంగా మాట్లాడుతున్న ఎంఈఓ లక్ష్మీదేవి



రొళ్ల: ఉపాధ్యాయులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ శ్రీధర్



లేపాక్షి: ఉత్తమ అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



గుడిబండ: ఎంఈఓ రవిచంద్రను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల బాధ్యత గొప్పది

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప

మడకశిర: సమాజంలో ఉపాధ్యాయుల బాధ్యత చాలా గొప్పదని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గురువులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ రాష్ట్రపతి స్థాయికి ఎదగారన్నారు. రాధాకృష్ణన్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఉపాధ్యాయులు పనిచేయాలని కోరారు.

విద్యుదాఘాతానికి రెండు గేదెల మృతి



విద్యుత్ స్టే వైరు వద్దనే చనిపోయిన గేదెలు

మడకశిరరూరల్: మండల పరిధిలోని సిద్దగిరి గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం రైతు శ్రీనివాస రెడ్డికి చెందిన రెండు గేదెలు (దున్నపోతులు) విద్యుదాఘాతానికి గురై మృతి చెందాయి. బాధిత రైతు వివరాలమేరకు.. గ్రామ సమీపంలోని పుట్టక్కబావి వద్ద రెండు గేదెలు పచ్చిక మేత మేస్తుండగా 33 కేవీ విద్యుత్ లైన్ స్టే వైరుకు విద్యుత్ సరఫరా కావడంతో పశువులు అక్కడికక్కడే మృతి చెందాయన్నారు. దాదాపు రూ.లక్ష వరకూ నష్టం జరిగిందని, ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విద్యుత్ స్తంభం వద్ద స్టే వైరు సరిగా లేకపోవడంతోనే ఈ ఘటన జరిగిందన్నారు.

క్లుప్తంగా

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



మాట్లాడుతున్న సీఐ రాఘవన్

సోమందేపల్లి: గ్రామాల్లో వినాయకుడి విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి గా తీసుకోవాలని సీఐ రాఘవన్ సూచించారు. సోమందేపల్లిలోని పోలీసుస్టేషన్ వద్ద విగ్రహాల ఏర్పాటుదారులతో సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ నిమజ్జనం రోజు చెరువులు, కుంటల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ రమేష్ బాబు, డిప్యూటీ తహసీల్దార్ శంకర తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: వినాయక చవితి వేడుకల నేపథ్యంలో డీజేలకు అనుమతి లేదని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రాఘవన్ హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో వివిధ ప్రాంతాల వినాయక విగ్రహ కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.

పెనుకొండ కమిషనర్‌గా శ్రీనివాసులు



పెనుకొండ: నగర పంచాయతీ కమిషనర్‌గా గోరంట్ల శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గుత్తి నుంచి ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని పేర్కొన్నారు.

ఎల్ఐసీ ఉద్యోగుల ర్యాలీ

హిందూపురం: బీమా వారోత్సవాలను పురస్కరించుకుని హిందుపురంలో ఎల్ఐసీ ఉద్యోగులు, డెవలప్‌మెంట్ సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ హరిప్రసాద్, ఏబీఎం శ్రీరామమూర్తి మాట్లాడుతూ జీవిత బీమా ఆవశ్యకతను ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఎల్ఐసీలో జీవిత బీమానే కాకుండా పొదుపు పథకాలు కూడా ఉన్నాయన్నారు. ర్యాలీలో డెవలప్‌మెంట్ అధికారులు ప్రసాద్, రామకృష్ణ, శ్రీనివాస్, శ్రీకాంత్, గంగాధర్, అరవింద్‌బాబు, సీనియర్ ఏజెంట్ కదిరప్ప, ఆనంద్‌కుమార్, శ్రీరాములు పాల్గొన్నారు.

వీరబ్రహ్మంగారి సమాధి మహోత్సవం



అలంకరణలో వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమ్మ

లేపాక్షి: మండలంలోని కల్లూరు పాత గ్రామ సచివాలయం వద్ద గురువారం శ్రీమద్విరాట్ పోతూలూరి వీరబ్రహ్మంగారి జీవసమాధి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామస్తుల సహకారంతో చిలమత్తూరుకు చెందిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధ్య ప్రముఖుడు వేణుగోపాలచారి గత 40 రోజులుగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్రను ప్రజలకు వివరించారు. అశ్వర్థ పూజ, గోపూజా, గోవిందమ్మలకు వడి బియ్యం కట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

'మల్బరీ'కి ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరి

గుడిబండ: మల్బరీ పంటకు ఈక్రాప్ బుకింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని పట్టు పరిశ్రమశాఖ డైరెక్టర్ పద్మమ్మ రైతు సేవా కేంద్ర సిబ్బందికి తెలిపారు. మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో గురువారం రైతు సేవా కేంద్రం సిబ్బందికి పట్టు పరిశ్రమ శాఖ డైరెక్టర్ పద్మమ్మ అవగాహన కల్పించారు. అనంతరం మల్బరీ సాగుకు ప్రత్యేకంగా ఈక్రాప్ బుకింగ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీలో ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలన్నారు. మండలస్థాయిలో రైతులు ఏ పంట, ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు? తదితర వివరాలను నమోదు చేయాలన్నారు. రైతు సేవా కేంద్రంలో చిరుధాన్యాలను సబ్సిడీతో రైతులకు అందించి వాటి సాగుకు ప్రోత్సాహం అందించాలన్నారు. అనంతరం రైతు సేవా కేంద్రంలో ఎరువుల లభ్యత తదితర అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గర్భకోశ చికిత్సా శిబిరం

లేపాక్షి: మండలంలోని శిరివరంలో పెయ్య దూడలు మాత్రమే ఇవ్వగలిగే లింగా నిర్ధారిత వీర్యం వినియోగం కోసం గురువారం పశుసంవర్థకశాఖ ఉపసంచాలకులు డాక్టర్ పెంచలయ్య పర్యవేక్షణలో పశువైద్య సిబ్బంది ఉచిత గర్భకోశ చికిత్సా శిబిరం నిర్వహించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు సరఫరా చేశారు.

అనారోగ్యంతో సూపరింటెండెంట్ మృతి

అమరాపురం: హిందూపురం కోర్టులో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె.అన్నపూర్ణ (61) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. అమరాపురం మండల పరిధిలోని వలస గ్రామానికి చెందిన కె.అన్నపూర్ణ కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని వలస గ్రామానికి గురువారం తీసుకొచ్చారు. సర్పంచ్ నాగవేణి, వైఎస్సార్‌సీపీ నాయకుడు హితేంద్ర తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జిల్లా అదనపు జడ్జి నివాళి

అన్నపూర్ణ మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా అడిషనల్ జడ్జి శైలజ, మడకశిర మేజిస్ట్రేట్ అశోక్‌కుమార్ కోర్టు సిబ్బంది వలస గ్రామానికి చేరుకుని అన్నపూర్ణ భౌతిక కాయం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా అదనపు జడ్జి కె.శైలజ



అన్నపూర్ణ (ఫైల్)

కలెక్టర్ చొరవతో బాలుడి అప్పగింత



తల్లిదండ్రులకు బాలుడిని అప్పగిస్తున్న అధికారులు

పావగడ: తప్పిపోయిన బాలుడు... తుమకూరు జిల్లా కలెక్టర్ శుభ కళ్యాణి చొరవతో తల్లిదండ్రుల వద్దకు చేరాడు. వివరాలు... అనంతపురం జిల్లా నార్పల గ్రామానికి చెందిన సింహాద్రి, లక్ష్మి దంపతులు బతుకు తెరువు కోసం వలస వచ్చారు. గ్రామాల్లో తిరుగుతూ గృహోపకరణాల మరమ్మతు పనులతో జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో వారి నాలుగేళ్ల వయసున్న కుమారుడు జయకృష్ణ గురువారం ఉదయం స్థానిక ఆఫ్‌బండ వద్ద తప్పిపోయాడు. తల్లిదండ్రులు గాలించినా ఆచూకీ లభ్యం కాలేదు. ఈ క్రమంలో స్థానిక పెనుకొండ రోడ్డులోని ఓ పెట్రోల్ బంక్ వద్ద ఏడుస్తున్న బాలుడిని అక్కడి సిబ్బంది చేరదీసి ఐసీడీసీ అధికారులకు అప్పగించారు. ఈ అంశం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో స్పందించిన కలెక్టర్ శుభకళ్యాణి ఆదేశాలుతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, పోలీసులు రంగంలో దిగి బాలుడి తల్లిదండ్రుల ఆచూకీ గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద రప్పించుకున్నారు. కౌన్సిలింగ్ అనంతరం బాలుడిని అప్పగించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ విజయలక్ష్మి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మేనేజర్ రఖీబ్, అంగనవాడీ సూపర్‌వైజర్ సుశీలమ్మ, సీఐ సురేష్ పాల్గొన్నారు.

సందడిగా ఫ్రెషర్స్ డే

మడకశిరరూరల్: మండల పరిధిలోని గుండుమల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం డిప్లమో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మహిళా కళాశాలను సందర్శించిన 'న్యాక్'

హిందూపురం టౌన్: పట్టణంలోని ఎస్ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను న్యాక్ బృందం గురువారం సందర్శించింది. కమిటీ చైర్‌పర్సన్, షోలాపూర్ పూర్వ వైస్ చాన్సలర్ డాక్టర్ మృణాళినీ ఫడ్నవీస్, మెంబర్ కోఆర్డినేటర్, బెలగావి రాణి చెన్నమ్మ, విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ కమలాక్షి, ఆగ్రా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, మెంబర్ డాక్టర్ యశోధరా శర్మ బృందం ఉదయం నుంచి ప్రతి అధ్యాపకులతోనూ వారి సబ్జెక్టు పరమైన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి డిపార్టుమెంటును పరిశీలించి, వారి డిపార్టుమెంట్ పురోగతి, కార్యక్రమాలు సంబంధించిన రికార్డులను పరిశీలించి అవసరమైన సూచనలునిచ్చారు. తర్వాత పూర్వ విద్యార్థినులతో , తల్లిదండ్రులతో, కళాశాల అభివృద్ధి కమిటీతో, అధ్యాపకులతో, విద్యార్థినులతో వేర్వేరుగా సమావేశాలలో పాల్గొన్నారు. కాలేజ్ జిమ్, స్పోర్ట్స్, గేమ్స్, హాస్టల్ వసతులను పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థినులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను, కరాటే, యోగ, పిరమిడ్, కర్రసాము తదితర కార్యక్రమాలను వీక్షించారు. శుక్రవారం కూడా వారు కళాశాలను సందర్శించనున్నారు.



కళాశాలలో పరిసరాలను పరిశీలిస్తున్న న్యాక్ బృందం

మార్చిలోపు ఇళ్లు పూర్తి చేయాలి

లేపాక్షి: మండల వ్యాప్తంగా వివిధ దశల్లో ఇళ్లను మార్చి నెలలోపు పూర్తి చేయాలని జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటనారాయణ తెలిపారు. గురువారం స్థానిక హౌసింగ్ కార్యాలయంలో హౌసింగ్ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. వంద రోజుల్లో వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని తెలిపారు. హౌసింగ్ పనులు పూర్తి చేయడానికి అవసరమైన నిధులు ప్రభుత్వం సమకూర్చిందన్నారు. మండల వ్యాప్తంగా 1193 ఇళ్ల మంజూరు కాగా అందులో 512 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయని చెప్పారు. బేస్ లెవెల్‌లో 271 , లింటల్ లెవెల్ 30, రూఫ్ లెవెల్ 51, ఆర్‌సీ కింద 13 ఇళ్లు ఉన్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్ల వద్దకు సంబంధిత అధికారులు వెళ్లి ఇళ్లు పూర్తి అయ్యే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. డీఈ శివకుమార్, ఏఈ త్రిశూల్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ నరేష్, డేటా ఆపరేటర్ శోభరాణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న పీడీ వెంకటనారాయణ

పెనుకొండ: హౌసింగ్ లబ్ధిదారులు సకాలంలో పనులు పూర్తి చేసి ఇంటి బిల్లులు పొందాలని జిల్లా హౌసింగ్ పీడీ వెంకటరమణ పేర్కొన్నారు. పట్టణంలోని భువన విజయం సమావేశపు భవనంలో గురువారం హౌసింగ్ అధికారులు జగనన్న హౌసింగ్, ఎన్‌టీఆర్ హౌసింగ్ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. అధికారులు పనులు వేగవంతం చేసే బాధ్యత తీసుకోవాలన్నారు.

సంక్షిప్త సమాచారం

జూదరుల అరెస్ట్

చిలమత్తూరు: మండలంలోని వీరాపురం సమీపంలోని కర్ణాటక సరిహద్దులో పేకాట ఆడుతున్న ముగ్గురుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ మునీర్ అహ్మద్ వివరాలమేరకు.. పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు గురువారం దాడులు నిర్వహించగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రూ.11,200 నగదు, 4 ద్విచక్ర వాహనాలు సీజ్ చేశామన్నారు.

దోమల నివారణపై అవగాహన

సోమందేపల్లి: మండలంలోని చాకర్లపల్లిలో గ్రామస్తులకు గురువారం దోమల నివారణపై జిల్లా మలేరియా అధికారి కుళ్లాయప్ప అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇళ్లలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉంచుకోవద్దన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో వైద్య సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అన్నిచోట్లా వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

మడకశిర: నియోజవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజలకు చీకటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అధికారులకు సూచించారు. గురువారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంపీడీఓలతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వీధి దీపాలతో పాటు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని తెలిపారు.

అందుబాటులో ఉండి సేవలు అందించండి

గుడిబండ: సచివాలయాల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని డీఎల్‌డీఓ సమంత పేర్కొన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సచివాలయాల సిబ్బందితో డీఎల్‌డీఓ సమంత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది కార్యాలయంలో అందుబాటులో ఉండి వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చే ప్రజలకు సత్వరమే సర్టిఫికెట్లను అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామారావు, ఈఓఆర్డీ నాగరాజునాయక్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మునిమడుగులో వైద్య పరీక్షలు

పెనుకొండ రూరల్: ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా మండలంలోని మునిమడుగు గ్రామంలో గురువారం గుట్టూరు ప్రభుత్వాస్పత్రి సిబ్బంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ కుమార్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

బీఎస్పీ నేతల దీక్ష విరమణ

పావగడ: తిరుమణి సోలార్ పార్క్‌లో స్థానికులైన 5 వేల మంది నిరుద్యోగ విద్యావంతులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ తాలూకా కార్యాలయం వద్ద 17 రోజులుగా నిరవధిక దీక్ష చేస్తున్న బీఎస్పీ నాయకులు గురువారం దీక్ష విరమించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ వరదరాజు, ఈఓ జానకీరాంకు బీఎస్పీ నేతలు వినతిపత్రం అందించారు. సోలార్ పార్క్‌లో స్థానికులకే ఉద్యోగాలు అందించేలా క్రెడిల్ అధికారులతో మాట్లాడతామని తహసీల్దార్, ఈఓ భరోసా ఇవ్వడంతో ధర్నా విరమించినట్లు బీఎస్పీ జిల్లా కార్యదర్శి టి హనుమంతరాయప్ప తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

పరిగి: మండలంలోని నేతులపల్లి వద్ద జయమంగళి, పెన్నా నదుల వద్ద గురువారం ఎస్ఐ రంగడుయాదవ్ ఆదేశాలతో పరిగి పోలీసులు దాడులు చేపట్టారు. నదిలోని ఇసుకను అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన ఓ ట్రాక్టరును సీజ్ చేసిన పోలీసులు సదరు ట్రాక్టరు కొట్నూరుకు చెందినదిగా గుర్తించారు. కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ హిదాయతుల్లా తెలిపారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

గోరంట్ల: కాలుష్య నివారణలో భాగంగా వినాయక చవిత పండుగను పురస్కరించుకొని గోరంట్ల పట్టణంలో ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాసవీ కల్యాణ మండపం వద్ద ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను గురువారం పంపిణీ చేశారు. సుకుమార గుప్తా, శబరీష్, రవితేజ, రమేష్, బైసాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చేపల పెంపకానికి చెరువు వేలం

రొళ్ల: మండల పరిధిలోని దొమ్మరహట్టి గ్రామంలో గురువారం హులికుంట చెరువులో చేపల పెంపకానికి సర్పంచ్ తనయుడు డి.రవికుమార్, వైస్ సర్పంచ్ రవికుమార్‌తో పాటు ఈఓఆర్డీ క్రిష్ణప్ప ఆధ్వర్యంలో వేలం పాటను నిర్వహించారు. దొమ్మరహట్టి గ్రామానికి చెందిన వెంకటేష్ రూ.40 వేలకు వేలం పాటను దక్కించుకున్నారు. ఒక సంవత్సరం పాటు హులికుంట చెరువులో చేపలు పెంపకం చేపట్టేందుకు అనుమతి ఇచ్చామన్నారు. అదేవిధంగా చిగమతిఘట్ట, హునిసేకుంట చెరువులో కూడా చేపల పెంపకానికి త్వరలోనే వేలం వేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

వినాయక మంటపాలకు అనుమతి తప్పనిసరి

అమరాపురం: మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ విగ్రహాలు మంటపాలకు పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని మడకశిర రూరల్ సీఐ రాజకుమార్ తెలిపారు. గురువారం రాత్రి మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసే వినాయక కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఏఎస్ఐ.రామంజనేయులు, పోలీసులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు



కలెక్టర్ చేతన్ నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న శంకర్‌నాయక్, లేపాక్షి

పుట్టపర్తి సమీపంలోని జగరాజుపల్లిలో ఉపాధ్యాయ దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన వారికి కలెక్టర్ చేతన్, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందజేశారు.



శ్రీదేవి, పరిగి , ముద్దరంగప్ప , సుజాత, మడకశిర



శేషగిరిబాబు , లేపాక్షి



ప్రకాశ్‌రెడ్డి, మడకశిర



కమలమ్మ, హిందూపురం



చంద్రమౌళేశ్వరగుప్తా, హిందూపురం



సరస్వతమ్మ , రొద్దం

ఆట్రోడ్రైవర్లకు కౌన్సెలింగ్

పెనుకొండ: ఆటో డ్రైవర్లు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ రాఘవన్ హెచ్చరించారు. పట్టణంలోని సీఐ కార్యాలయంలో గురువారం ఆయన ఆటోడ్రైవర్‌లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రతి ఆటోడ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటోలను ఇష్టారాజ్యంగా నడపకూడదన్నారు. ఆటోలో ఎక్కే యువతులు, మహిళలపై అసభ్యంగా వ్యవహరిస్తే జైలు పాలు అవుతారన్నారు. ఆటోలకు ఇన్సూరెన్స్ ఉండాలని, లేకపోతే సీజ్ చేస్తామన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

మహాలక్ష్మి ITI

■ఎలక్ట్రీషియన్, డీజిల్ మెకానిక్, ఫ్లంబర్ ట్రేడ్‌లకు 3rd ఫేజ్ అడ్మిషన్స్ Extension డేట్ : 26-09-2024. సంప్ర: రాచంరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్: 9989376326, ATP. [A-1335]

REAL ESTATE

PLOT FOR SALE

■పామిడి టౌన్, NH - 44 పక్కనే, 33 ఫీట్ రోడ్డు, నార్త్ ఫేస్, మంచి కొలతలు గల 15 సెంట్ల ప్లాటు. సెంట్ కేవలం 3 లక్షలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి తగ్గింపు కలదు. సంప్ర : శివదీప్ – 83286 65614. [A-1334]

SERVICES

■ఫింగో ఎంటర్‌ప్రైజెస్ అన్ని రకాల వ్యాపార ప్రాజెక్టులను అందిస్తుంది వ్యక్తిగత, వ్యవసాయ, విద్య DMA స్వాగతం, జీతం+కమీషన్, ✆ 9266809540. [T-278]

ప్రకటన గోరంత ! స్పందన కొండంత !!
4 లైన్లు రూ. 270/-
అదనపు లైను రూ. 60/-
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనల ఉచితం
ANANTHAPURAMU : 9010567770, 9492288307, 9010588846
DHARMAVARAM : 9912220726, 9912220727
HINDUPUR : 9912220723, 9705346587
GUNTAKAL : 9010223701
TADIPATRI : 9912220722
MADAKASIRA : 9010200238
KADIRI : 9010593486
RAYADURG : 9010470185

WANTED

■ 10th పాసై, 27 సంవత్సరాలు పైబడిన స్త్రీ, పురుషులకు SBI లైఫ్ ఇన్సూరెన్స్ నందు జీరో ఇన్వెస్ట్‌మెంట్‌తో, మంత్లీ మినిమం 30 వేలు పొందే అవకాశం. వెంటనే సంప్రదించండి: 9063791808. [A-1320]

■ Wanted Male and Female work for MNC company Qul 10th to degree sal 15k to 25k Cont: 9030612463 (Work from Home available). [G-9027]

■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు ఇంటి / వంట పనికి వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం .జీతం 20K.ఫోన్: 8977639662, 8977639663 [H-796273]

■ జయలక్ష్మి మారుతి సుజుకి కార్ షోరూమ్ నందు పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ. కావలసిన ప్రాంతాలు : హిందూపురం, కదిరి, ధర్మవరం. శాలరీ : 14,000 + ఇన్సెంటివ్స్, TA & DA లు ఇవ్వబడును. సెల్ : 9154333982. [A-784681]

■ National Anti Corruptions & Operation Committee of India - నీతి అయోగ్‌కు సంబంధించిన డిపార్ట్‌మెంట్ నందు పనిచేయుటకు సామాజిక బాధ్యత స్త్రీ / పు అభ్యర్థులు కావలెను. Age : 25 to 55 వరకు పరిమితి కలదు. Contact : 90005 01816. [A-784683]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.